ప్రజాశక్తి

శుక్రవారం 2 ఆగస్టు 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా



పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ఆర్థిక కష్టాలున్నా 1నే పింఛన్లు

పంపిణీలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక కష్టాలున్నా పేదలకు ఒకటో తేదీనే సామాజిక పింఛన్లు అందిస్తున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో 49వ డివిజన్ నారాయణపురం యానాదుల కాలనీ, బందరు మండలం చిన్నాపురం గ్రామంలో లబ్ధిదారులకు గురువారం ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. చిన్నాపురంలో 100 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్న బోదాల సునీతకు, రోడ్డు ప్రమాదంలో గాయపడి పూర్తి వైకల్యంతో మంచానికే పరిమితమైన లబ్ధిదారుడు కొండేటి నాంచారయ్యకు రూ.15 వేల చొప్పున పింఛన్లు అందజేశారు. చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. గొర్రె సుబ్బారావు అనే లబ్ధిదారునికి రూ.4వేల చేనేత పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకేసారి రూ.4 వేలకు పెన్షన్ పెంచామని తెలిపారు. గత నెలలో 3 నెలల బకాయి సొమ్ముతో కలిపి రూ.7 వేలు ఇచ్చామన్నారు. సచివాలయ సిబ్బందితో తొలి రోజునే 90శాతానికిపైగా పెన్షన్ల పంపిణీ పూర్తి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపి కొనకళ్ల నారాయణరావు, మాజీ ఉప సభాపతి బురగడ్డ వేదవ్యాస్, బండి రామకృష్ణ, గొర్రెపాటి గోపీచంద్, ఇలియాస్ పాషా, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, కుంచె నాని, రోండి కృష్ణ, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, గనిపిశెట్టి గోపాల్ పాల్గొన్నారు.

రూ.99 కోట్ల పింఛను మొత్తం పంపిణీ : కలెక్టర్ సృజన

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాలో 2,34,143 మంది పెన్షన్‌దారులకు దాదాపు రూ.99 కోట్ల మేర సామాజిక పింఛన్లను విజయవంతంగా పంపిణీ చేశామని కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. విజయవాడ యనమలకుదురు రోడ్డు, కృష్ణానగర్‌లో గురువారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ సృజన, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ పాల్గొన్నారు. లబ్ధిదారులను స్వయంగా కలిసి పెన్షన్ మొత్తాన్ని అందించారు. ముఖ్యమంత్రి తరపున క్షేమ సమాచారాన్ని తెలుసుకొని ఎస్.ఆశీర్వాదం, రజియాబేగం, పి.మేరీలకు వద్ధాప్య పెన్షన్ మొత్తం రూ.4 వేల చొప్పున అందించారు. అదేవిధంగా డయాలసిస్ చేయించుకుంటున్న నాగవరపు బాలాజీకి రూ.10 వేల పెన్షన్ మొత్తాన్ని అందించారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

విజయవాడలో పింఛన్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎంఎల్ఏ గద్దె రామ్మోహనరావు

కోనోకార్పస్ చెట్లు

అమ్మో.. కోనోకార్పస్!

- పెంపకాన్ని ప్రోత్సహించొద్దని అటవీశాఖకు ఆదేశాలు
- ప్రత్యామ్నాయాలపై అధికారుల దృష్టి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కోనోకార్పస్ మొక్కల పెంపకాన్ని పలు ప్రాంతాల్లో నిలిపివేస్తున్నట్లు, భారీగా పెరిగిన ఈ వృక్షాలను తొలగిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ మొక్కలను నాటడాన్ని ప్రోత్సహించొద్దని, ఖాళీ ప్రాంతాల్లో పెంచడానికి ప్రత్యామ్నాయ మొక్కలను సూచించాలని కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మొక్కల వేరు వ్యవస్థ భూగర్భంలోని నీటి పైపులను పాడు చేస్తున్నట్లు తేలింది. ఈ మొక్కలు ఒకేచోట అధిక సంఖ్యలో నాటడం వల్ల ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు ఆస్తమా, ఉబ్బసం వంటి ఇబ్బందులు తలెత్తినట్లు పరిశోధనల్లో వెల్లడైందని చెబుతున్నారు. అయితే మచిలీపట్నం-విజయవాడ రోడ్డో బందరు కోనేరు సెంటర్ నుంచి లక్ష్మీటాకీస్ సెంటర్ వరకు, గాంధీ బొమ్మ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు, మూడు స్తంభాల సెంటర్ నుంచి పెడన రోడ్డు వరకు బైపాస్ రోడ్డులోని డివైడర్ల మధ్య ఈ మొక్కలు విస్తృతంగా నాటారు. కలెక్టరేట్‌లోనూ, చిలకలపూడి రోడ్డులో ఆయా రోడ్ల మార్జిన్లకు ఇరువైపులా, కెవిఆర్ పార్కు వద్ద పెద్ద సంఖ్యలో ఇవి కనిపిస్తున్నాయి. మూడు నాలుగేళ్ల క్రితం నాటిన ఈ మొక్కలు పలు ప్రాంతాల్లో వృక్షాలుగా ఎదిగాయి. ప్రస్తుతం ఈ మొక్కల పెంపకంపై చర్చ ప్రారంభమవడంతో మచిలీపట్నంతోపాటు గుడివాడ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే ఎదిగిన వృక్షాలపై ఎటువంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

ప్రత్యామ్నాయాలపై అటవీశాఖ దృష్టి

పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం పెద్దఎత్తున చేపట్టాల్సి ఉంది. దీనికి వర్షాకాలం అనుకూలంగా ఉంటుంది. ఇప్పటి వరకు ప్రయివేటు సంస్థలు, కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు రోడ్లపక్కన అందంగా కనిపించే కోనోకార్పస్ మొక్కలను ప్రయివేటు నర్సరీల నుంచి ఎక్కువగా కొనుగోలు చేసి నాటాయి. తాజాగా ఈ మొక్కల పెంపకాన్ని నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా అటవీశాఖ అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలపై (మిగతా 2లో)

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా)

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం ఎంపీ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులుగా మొత్తం 19 మంది పేర్లను పరిశీలించగా.. అందులో 15 మందిని కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. వీరిలో ఎంపి బాలశౌరి ఉన్నారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ కేంద్ర ప్రభుత్వ ఖాతాలను పరిశీలించనుంది.

అధికారులతో ఓంకాప్ జిఎం బిఆర్ క్రాంతికుమారి

ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లే వారికి అవగాహన అవసరం

ఓంకాప్ జిఎం బిఆర్ క్రాంతికుమారి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్ళేవారికి ప్రయాణ జాగ్రత్తలు, ఉద్యోగ మెళకువలపై శిక్షణ ఇచ్చి గుర్తింపు పొందిన ఏజెన్సీల ద్వారా మాత్రమే గల్ఫ్ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ జనరల్ మేనేజర్ బిఆర్ క్రాంతి కుమారి పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు పొందేందుకు గల్ఫ్ వర్కర్లకు అందించాల్సిన శిక్షణపై ఆమె విజయవాడ ఐటిఐ కళాశాల ప్రాంగణంలోని ఓంకాప్ కార్యాలయంలో శ్రీకాకుళం విశాఖపట్నం, కడప, చిత్తూరు, కాకినాడ, విజయవాడ జిల్లా ఉపాధి కల్పనా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్రాంతి కుమారి మాట్లాడుతూ విదేశాలలో ఉపాధి అవకాశాల కోసం వెళ్ళేవారికి పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లే వారి సంఖ్య నానాటికీ పెరుగుతోందన్నారు. సరైన అవగాహన లేక గల్ఫ్ దేశాలలో ఉపాధి కోసం వెళ్లిన వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సరైన ధ్రువప్రతాలతో ప్రభుత్వ అనుమతితో నడపబడే రిక్రూట్‌మెంట్ ఏజెన్సీల ద్వారా మాత్రమే విదేశాలకు వెళ్ళేలా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి కోరే వారు అవగాహన పూరిత నిర్ణయం తీసుకోవాలన్నారు. గృహ కార్మికులుగా పని చేసేందుకు తగిన నైపుణ్యం ఉండేలా నైపుణ్య శిక్షణ పొందాలన్నారు. సరైన వివరాలతో కనీసం 6 నెలలపాటు చెల్లుబాటయ్యే పాస్‌పోర్ట్, వర్క్ వీసా తప్పనిసరిగా ఉండాలన్నారు. గృహ కార్మికులు విదేశాలకు వెళ్లేముందు ఆర్యోగ ఆర్థిక విషయాలపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విమానాశ్రయం వద్ద పాటించాల్సిన భద్రతపై అవగాహన ఉండాలన్నారు. లైంగిక వేధింపులు, హింస, ఇతర ఇబ్బందులు ఎదురైతే భారతీయ రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకాప్ హెచ్ ఆర్ మేనేజర్ ఎం సతీష్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ జి. గోపి, విశాఖపట్నం శ్రీకాకుళం, కడప, కాకినాడ, చిత్తూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన ఉపాధి కల్పన కార్యాలయ సిబ్బంది మనోరమ, వై.రవీంద్రనాద్ కుమార్, శివసాయి రెడ్డి, శిరీష, వివేక్, టి.విద్యాసాగర్ పాల్గొన్నారు.

వేగంగా ఫిషింగ్ హార్బర్ పనులు

కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం గిలకలదిండిలో రూపుదిద్దుకుంటున్న ఫిషింగ్ హార్బర్ పనులను గురువారం కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ.422 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న హార్బర్ నిర్మాణంలో డ్రెడ్జింగ్, నార్త్, సౌత్ బ్రేక్ వాటర్ పనులు చురుకుగా సాగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ మారిటైం ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు వివరించారు. మొత్తంగా 50 శాతం పనులు పూర్తయినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి ఏ చంద్రశేఖర్, ఏపీ ఎమ్ఐడీసీఎల్ ఈఈ మునిరెడ్డి, ఏఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హార్బర్ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ డికె.బాలాజీ

బ్రిడ్జి పనులను పరిశీలించిన విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీని గురువారం ఆయన వివిధ ప్రాంతాల్లో పరిశీలించారు. 30వ డివిజన్, రామకష్ణాపురం మధ్య కట్టలో లబ్ధిదారుల బయోమెట్రిక్ తీసుకొని, వారితో మాట్లాడారు. ఆ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి సెక్రటరీలు పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం 29వ డివిజన్ మధురానగర్‌లో గల రోడ్ అండర్ బ్రిడ్జ్, బి ఆర్ టి ఎస్ రోడ్డు దగ్గర గల జిఎస్ శాస్త్రి పార్క్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుడమేరు కాలువలోని గుర్రపు డెక్కులను తీసి కాల్వను పరిశుభ్రపరచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఫుడ్ జంక్షన్ దగ్గరలో గల జిఎస్ శాస్త్రి పార్క్‌ను సందర్శించారు. పార్క్ ఆవరణలో వాకింగ్ ట్రాక్ ను అభివద్ధి చేయాలని ఆదేశించారు.

మసీదులకు రూ.5 వేల సాయం చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మసీదుల నిర్వహణకు ప్రతి నెలా రూ.5వేల ఆర్థిక సహాయం చేయాలని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అధికారం వచ్చి రెండు నెలలవుతోందని, అయితే ఇప్పటివరకు ముస్లిం మైనార్టీలకు మేనిఫెస్టోలో, ఎన్నికల ప్రచారం, యువగళం పాదయాత్ర, లోకేష్ నిర్వహించిన కార్యక్రమాల్లో ఇచ్చిన వాగ్దానాల అమలుకు ఎటువంటి ప్రక్రియ మొదలు పెట్టలేదని ఆయన పేర్కొన్నారను. మౌజన్, ఇమామ్‌లకు గౌరవ వేతనం వచ్చి నాలుగు నెలలు అవుతుందని, వారికి వెంటనే నిధులను విడుదల చేసి మసీదుల ఖాతాలలో జమ చేయాలని కోరారు. ప్రతి నెల ఒకటిన మౌజన్, ఇమామ్‌లకు రూ.15 వేల గౌరవ వేతనం కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీని నిలబెట్టుకోవాలని సిఎం చంద్రబాబును, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను కోరారు.

ఎంబి విజ్ఞాన కేంద్రానికి వాకర్ బహూకరణ

ప్రజాశక్తి - విజయవాడ : విద్యా, వైద్య రంగాల్లో అనేక సేవలు అందిస్తున్న విజయవాడ గవర్నరుపేట రాఘవయ్యపార్క్ సమీపంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రానికి (ఎంబివికె) నక్కలరోడ్‌లో ఉన్న విష్ణు సర్జికల్స్ యజమాని కోనేరు విష్ణు వాకర్‌ను బహూకరించారు. ఎంబివికె బాధ్యులు యు.వి.రామరాజుకు దీనిని అందజేశారు. కోనేరు విష్ణుకు ఎంబివికె బాధ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ప్రత్యేక కౌంటర్లలో సరసమైన ధరలకు నాణ్యమైన సరుకులు

జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రివర్యుల ఆదేశాలను అనుసరించి జిల్లాలో రైతుబజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల్లో సరసమైన ధరలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉషోదయ, మెట్రో, రిలయన్స్, డీమార్ట్ తదితర పెద్ద రిటైల్ దుకాణాల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరసమైన ధరలకు నాణ్యమైన సరుకులు పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో కిలో కందిపప్పు (దేశవాళి) ధర రూ.181 ఉండగా, ప్రత్యేక కౌంటర్లలో రూ.150కే అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అలాగే కిలో బియ్యం (స్టీమ్డ్-బీపీటీ/సోనామసూరి) ధర మార్కెట్లో రూ.55.85 ఉండగా ప్రత్యేక కౌంటర్లలో రూ.48కే అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కిలో బియ్యం (పచ్చి-బీపీటీ/సోనా మసూరి) రూ.52.40 ఉండగా, ప్రత్యేక కౌంటర్లలో రూ.47కే లభిస్తాయని తెలిపారు. అన్ని అమ్మకం కౌంటర్ల వద్ద సరుకుల నాణ్యతను టెక్నికల్ సిబ్బంది, తూకాన్ని లీగల్ మెట్రాలజీ సిబ్బంది తనిఖీ చేస్తారని తెలిపారు. ప్రజలు ఈ కౌంటర్లను సద్వినియోగం చేసుకోవాలని జెసి నిధి మీనా సూచించారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ డాక్టర్ జి.సృజన

సమావేశంలో కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జెసి డాక్టర్ నిధి మీనా, విఎంసి కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 15న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తతమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ డాక్టర్ జి.సజన, జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, విజయవాడ మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ వేడుకల నిర్వహణకు సంబంధించి ఆయా శాఖల పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశం చేశారు. అదేరోజు సాయంత్రం రాజ్ భవన్‌లో జరిగే ఎట్ హోం కార్యక్రమానికి సంబంధించి కూడా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వివిధ అభివద్ధి సంక్షేమ పథకాలపై శాఖల వారీగా ప్రత్యేక శకటాల ప్రదర్శన, ముఖ్యమైన భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరణ, వర్షాకాలం నేపథ్యంలో ప్రత్యేకంగా తీసుకోవాల్సిన చర్యలు, పోలీస్ బందోబస్తు తదితరాలపై సిఎస్ సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత వైభవంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ సజన ఈ సందర్భంగా తెలిపారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.

క్వారీల్లో అక్రమ తవ్వకాలపై సమగ్ర విచారణ జరపాలి

సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్టీఆర్ జిల్లా పరిటాల ఖిలేశపురం, దొనబండ, కేతనకొండ ప్రాంతాలలో అక్రమ క్వారీల తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపించాలని, ముగ్గురు కార్మికుల మరణానికి కారణమైన పరిటాల పవన్ గ్రాన్కెట్స్ మెటల్ వర్క్స్‌ను సీజ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు భూగర్భ గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ పరిటాలలో ఉన్న పవన్ గ్రాన్కెట్స్ మెటల్ వర్కర్స్‌కు చెందిన క్వారీలో సుమారు నెల రోజుల క్రితం ముగ్గురు ప్రమాదానికి గురై మరణించారని, కానీ ఇప్పటికీ కనీస సహాయం ప్రభుత్వం నుంచిగాని, కమిషనర్ ఫర్ ఎంప్లాయిస్ కాంపెన్సేషన్ యాక్ట్ వారు ఆదేశించిన మేరకుగానీ సాయం అందలేదన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాల వారికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, అక్రమ తవ్వకాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, లంకా గోవిందరాజులు, జిల్లా సమితి సభ్యులు కొట్టు రమణారావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కారెపు కార్తీక్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న దోనేపూడి శంకర్ తదితరులు

ఆధునిక పద్ధతుల ద్వారా దోమల నియంత్రణ

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : దోమల కారణంగా కలిగే వ్యాధుల నివారణకు దోమల లార్వాను కాల్వల్లో నియంత్రించేందుకు ఆధునిక పద్ధతులను అనుసరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం రామకష్ణాపురం బుడమేరు కాల్వను పరిశీలించారు. నిరంతరం వ్యర్థాలు పేరుపోకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేందుకు ట్రక్సర్ మెషిన్ ద్వారా శుభ్రపరచాలన్నారు. మనుషులు వెళ్లలేని ప్రదేశాలలో డ్రోన్ల సహాయంతో యంఎల్ ఆయిల్ నిరంతరం స్ప్రే చేయాలన్నారు. తద్వారా దోమల వల్ల కలుగు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు.

కాల్వల్లో పనులను పరిశీలిస్తున్న విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

అమ్మో...కోనోకార్పస్ !

(మొదటి పేజీ తరువాయి)

దృష్టి సారించారు. కృష్ణాజిల్లా పెడన మండలం నందమూరు నర్సరీలో వేప మొక్కలు 5 వేలు, మద్ది 600, నేరేడు 2 వేలు, వెదురు 1000, పెదమాను 500, వేగిస 200, చింత 200, మహాగని 300, రోజ్ ఉడ్ 400 మొక్కల చొప్పున మొత్తం 10,400 మొక్కలు ఈ సీజన్లో నాటడానికి అటవీశాఖ సిద్ధం చేసింది.

ప్రత్యామ్నాయ మొక్కలు నాటాలి
రాజశేఖర్, జిల్లా అటవీశాఖ అధికారి

కోనోకార్పస్ మొక్కలు నాటడాన్ని నిలిపివేయాలని, వాటిని ప్రోత్సహించవద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రత్నామ్నాయ మొక్కలు నాటాలి. నందమూరులోని అటవీశాఖ నర్సరీలో ప్రత్నామ్నాయ మొక్కలు అందుబాటులో ఉంచాం. మొక్కలు అవసరమైన వారు అటవీశాఖ అధికారులను సంప్రందించాలి.

CHANGE OF NAME

I, **GEDDADA SHARON ROSE** (Old name) W/o Geddada Emmanuel Resident of 11-124, Hanumanpet, Kanchikacherla, NTR Dist., A.P. My Name has been changed to **GEDDADA SHARONE ROSE** (new name) Hereafter my name is known as **GEDDADA SHARONE ROSE.**

IN THE COURT OF VIII ADDL. DISTRICT JUDGE: VIJAYAWADA.
I.P.No.63 / 2013

Between:- Yarramsetty Kishore .....Petitioner
AND

2. C. Rani Prameela, W/o Sreedhar,D.No.59-1-17/1, Flat No.FH-1, Samyuktha Appart ments, Ramachandra Nagar, Vijayawada,
3. Dasari Aruna, D/o D. Govardhana Rao, Door No: 33-23-2, Kasthuribaipet,Near Ghandhi Statue, Vijayawada,
6. Nishita K. Sanghavi, D/o Kamalesh, Door No. 11-32-34, 2 nd Floor, Challamraju Street,Vijayawada-1, Krishna District
8. Sistla Bhanu Ananth, Bajaj Finance, Bandar Road, Opposite to Radio Station,Vijayawada-10, NTR District
15. Yalavarthi Veeraiah Chowdary,D. No. 24-1-103, Samba Murthy Road,Durgapuram, Vijayawada, Krishna District
16. Kadiyala Krishna Prasad, Flat No: TF 16, D. No.74-32-12,Vishnu Builders Mega Estates,Yamuna Block, Damer Nagar, Pappula Mill Road, Near Dhanekula Kalyana Mandapam, Vijayawada, NTR District,
18. K.V.V. Sireesh Kumar, S/o Rama Chandra Rao @ Rambabu, Door No. 30-20/3-15/1, Geetha Mandhir Street,Seetharampuram, Vijayawada, NTR District
19. E. Pavan Kumar, Door No.21-9-9/7, Pasuputhota, Madhuranagar, Vijayawada,
22. U. Srinivas, Door No. 24-15-63, Bavajipeta, Vijayawada, NTR District
23. Majeti Anjaneyulu,D.No. 30-20-3/6, Chaparla Vari Street,Sri Sai Ramana Towers, Seetharama Puram,Vijayawada, NTR District
24. Y. Sunil Chowdary,Door No. 54-16-15, Flat No. 505,Sree Nilaya Apartments, Srinagar Colony,Vijayawada, NTR District
26.G.V.Krishna Rao, Flat No. 213, 3 RD Floor, Smitha Towers,TikkelRoad, Syam Nagar,Vijayawada -10, NTR District
28. Somisetty Ravi, S/o Satyanarayana,C/o Devi Box Making, , D.No.26-19-2,Pinnala Vari Street, Opposite to Shanti Prasanti, Gandhinagar, Vijayawada, NTR District
29. G. Atchyutha Kumari, D/o G.V.Krishna Rao,Flat No. 213, 3 rd Floor, Smitha Towers,Tikkel Road, Syam Nagar, Vijayawada-10,
33. CH. Vara Prasad,Door No. 29-28/1, 1-23, Flat No.202,Srinivas Appartments, 1 st Floor,Kovelamudivari Street, Suryaraopeta,Vijayawada, NTR District
37. Yalamanchali Sarath,D.r No.7-1-3, Narra PrasadNilayam, Koneru Vari Street,Patamata, Vijayawada, Krishna District
41. N.Venkata Surya Prakasa Rao,D. No.30-10-7, Iayyana Naidu Street,Durga Agraharam, Vijayawada,
42. Kolapalli Prabhakar Rao,D. No. 61-9/1-27, Old Sand Quary Road,Kala Nagar, Krishna Lanka, Vijayawada
43. Potti Subba Rao,Door No.26-2-42, Ghandhi Nagar, Vijayawada, NTR District
44. A.Raghunadha Rao, D. No. 11-5, Flat No. 82, Phase - 2, Mahadev Puram Colony, Vijayawada,
45. Tummala Raja Reddy, Door No.29-4-16, 2 nd Floor, Kodandaramireddy Street,Opp. Rehaman Park, Governorpet, Vijayawada, NTR District
49. Y.Gopala Krishna Murthy @ Gopi, Shop No.40, Satya Complex, Kaleswara Rao Road, Governorpeta,Vijayawada-2, NTR District
50. K. Srinivasa Rao, D.No. 30-20-3/6, Chapalavari Street, Seetharamapuram, Vijayawada,
51. K. Kamalesh, Door No. 11-32-34, 2 nd Floor,Challamraju Street, Near Ramanaiah Cool Drinks, Vijayawada-1, NTR District
54. Laxman B Asrani, S/o Bhagavan Das, D. No. 60-6-11, 1 st Floor, 3 rd Lane, Anasurya Sadan,Sidharthanagar, Pinnamaneni Poly Clinic Road, Vijayawada, , NTR District
57.J.Suresh Kumar, Door No.8-649, Marri Cheyyi Vari Veedhi,Choda Bazar, Mangalagiri, Gunturu District
58. Sirigudi Dharma Rao,Door No.5-6/2-15, Near Colara Hospital,Chitti Nagar, Vijayawada-1, NTR District
59. V. Seshagiri Rao, C/o Sanmarg Chits, D.No.57-9-1/9, New Postal Colony, Patamata,Vijayawada-10, NTR District
60. B.Nagi Reddy,D.No.59-1-3, Tripuraneni Habitet Appartments, Ashok Nagar, No.5 Bus Route, Vijayawada,
62. Amara Kumar Badarla,S/o Deva Das, Door No.44-14/3-17/1B,Pappulu Mill Centre, Thungam Ramulu Veedhi,Madhura Nagar, Vijayawada, NTR District
63. Nagothi Rama Krishna ,S/o Late Chinna Rao, D. No.9-72-1/, Bayana Vaari Veedhi, Kothapeta, Vijayawada, NTR District
64. Munnangi Srinivasa Reddy,S/o Nagi Reddy, Door No. 2-78,Undavalli Village, Tadepalli Mandal,Gunturu District
65. Talla Venkatappa Reddy, S/o Rami Reddy, Kothareddy Palem,Chebrolu Mandal, Gunturu Dt.
66. Talla Mohana Rao,S/o Kondala Rao, Door No.40-25-4/1, Patamata Lanka,Vijayawada, NTR District
67. Munnangi Sesha Reddy, S/o Siva Rami Reddy, Door No. 2-31,Undavalli Village, Tadepalli Mandal,Gunturu District
68. Sigirisetty Vishnu Babu, S/o Subba Rao, 4-32, Undavalli Village,Tadepalli Mandal, Gunturu D District
69. Mekala Anjaneya Prasad, S/o Anjaneyulu, Door No.3-136, Undavalli Village, Tadepalli Mandal,Gunturu District
70. Turumilli Ananda Babu,S/o Venkateswara Rao, Tallaya Palem Village,Tulluru Mandal, Gunturu District ...Respondents 2,3,6,8,15,16,18,19,22 to24,26,28,29,33,37,41 to 45,49 to 51,54,57 to 60,62 to 70

In the above mentioned proceedings the Hon'ble Court was pleased to order Notices to the Respondents No. 2,3,6,8,15,16,18,19,22 to 24,26,28,29,33,37,41 to 45,49 to 51,54,57 to 60,62 to 70 by way of publication as substitute of service. The above matter is stands posted to 07-08-2024. Hence the Respondents No.2,3,6,8,15,16,18,19,22 to 24,26,28, 29, 33,37,41 to 45, 49 to 51,54, 57 to 60, 62 to 70 are requested to attend before the above-mentioned Hon'ble Court on 07-05-2024 at 10.30 A.M either in person or through their advocates failing which the matter will be decided exparte.

Vijayawada
dt.24-07-2024

Ch.Manmadha Rao,
Smt.Ch.Nirmalatha,
Advocates,
Labbipeta, Vijayawada-10
Cell.9885443339

4న మండలి వెంకటకృష్ణారావు 99వ జయంతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మండలి వెంకటకృష్ణారావు 99వ జయంతిని ఆదివారం గాంధీ క్షేత్రంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు గాంధీ క్షేత్రం మండలి ఫౌండేషన్ కమిటీ అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జయంతిని పురస్కరించుకొని శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ రెడ్డికి మండలి వెంకట కృష్ణారావు తెలుగు వైభవ పురస్కారం ప్రధాన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్, ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ కార్యనిర్వాహణ అధ్యక్షులు జస్టిస్ యు దుర్గాప్రసాద్‌రావు, హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ సాకుల వెంకట శేష సాయి, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, అమెరికాలోని సిలికానాంధ్ర వ్యవస్థాపకులు కూచిబట్ల ఆనంద్ విచ్చేయనున్నట్లు బుద్ధ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కోడూరు లైన్స్ క్లబ్ గ్రామీణ యువజన వికాస సమితి దివిసీమ రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ లైన్ చిగురుపాటి మంజువాణి బ్లడ్ బ్యాంక్ వారిచే స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు

లంచ్ బాక్సులు వితరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండ లం మంగినపూడిలోని మైఖేల్ అంసాల్డో సోషల్ సర్వీస్ సొసైటీ గుణదల వారి ఆధ్వర్యంలో జరిగిన ఓర్ఫాన్స్ డే వేడుకలలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాలబాలికలకు మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సుమారు 10,000 విలువైన లంచ్ బాక్సులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు కె వేణు కుమార్, సభ్యులు వై కనక రాజు, హర్షిత్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు : ఎస్‌పి

కేసుల వివరాలు తెలుసుకుంటున్న ఎస్‌పి గంగాధరరావు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దని, మహిళల, చిన్నారుల, వృద్ధుల రక్షణ భద్రత మనందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు స్పష్టం చేశారు. మచిలీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని లోని పలు పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ గురువారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. మచిలీ పట్నం సబ్ డివి జన్ పరిధిలోని . ఆర్ పేట, బందరు తాలూకా పోలీస్ స్టేషన్ లను బందరు డిఎస్పి అబ్దుల్ సుభాన్‌తో కలిసి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులను గూర్చి అడిగి తెలుసుకొని, రికార్డులన్నీ పరిశీలించారు. పోలీస్స్టేషన్లలో విచారణలో ఉన్న కేసు పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి క్షుణ్ణంగా విశదీకరించారు. అలాగే సబ్ డివిజన్ పరిధిలో గల పోలీస్ స్టేషన్ల వివరాలు, విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది గూర్చి, పోలీస్ స్టేషన్ల పరిధిలో గల గ్రామాల సంఖ్య, జనాభా వివరాలు, సమస్యాత్మక ప్రదేశాలకు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను గమనించి ,ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : బాల్యవివాహాలను ఉపేక్షించేది లేదని, జిల్లాలో బాల్య వివాహాలు జరిగితే వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డికే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం కలక్టర్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఐసిడిఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వారు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని, సమాచారం అందించిన వారి వివరా లను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. సచివాలయ మహిళా పోలీస్, అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది వారి పరిధిలో జరిగే బాల్య వివాహాలపై నిత్యం అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పైఅధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి సువర్ణ, సిడిపివోలు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-బంటుమిల్లి : మతిస్థితితం లేని మహిళపై అత్యాచారం ఘటనలో నిందితుడిని అరెస్టు చేసినట్లు బంటుమిల్లి ఎస్ఐ జి. వాసు తెలిపారు. వివరాల ప్రకారం బంటుమిల్లిలోని రాజీవ్ గాంధీ మార్కెట్‌కు చెందిన మతిస్థితితం లేని మహిళపై గత నెల 26వ తేదీన అదే ప్రాంతానికి చెందిన కోనాల వెంకటేశ్వరరావు ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో అత్యాచారం చేశాడు. మర్నాడు మతిస్థిమితం లేని మహిళ వెంకటేశ్వరరావును చూసి సైగలు చేయడంతో మహిళ మరదలు గ్రామ పెద్దల ద్వారా నిలదీయగా నిజం ఒప్పుకున్నాడు. ఆమె మరదలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెడన సర్కిల్ ఇన్స్పెక్టర్ కే నాగేంద్ర ప్రసాద్ కేసు దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేసి బంటుమిల్లి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ నిమిత్తం బందరు సబ్ జైల్ కు తరలించారు.

సుబ్బారావుకు ఘన నివాళులు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం కొత్తపల్లి గ్రామంలో సిపిఎం ఉద్యమాభివృద్ధి నాయకులు తుమ్మల సుబ్బారావు 15వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు నివాళులర్పించారు. సిపిఎం మండల నాయకులు మేడంకి వెంకటేశ్వరరావు, వాకా రామచంద్ర రావు, చంద్రమౌళి, సుబ్బారావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

తగ్గింపు ధరలకు కందిపప్పు, బియ్యం : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పెరుగుతున్న నిత్యావసరాల ధరల నియంత్రణలో భాగంగా తక్కువ ధరకే కందిపప్పు, బియ్యం విక్రయాలకు ప్రజల ఆదరణ పెరుగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాల్లోని 9 రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేసి బహిరంగ మార్కెట్లో ధరలకు కళ్ళెం వేస్తూ గత నెల జులై 11 వ తేదీ నుండి నాణ్యమైన స్టీమ్డ్ రైస్, దేశవాళీ కందిపప్పు వినియోగదారులకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరఫరా చేస్తున్న విషయం విదితమే అన్నారు. కందిపప్పు, బియ్యం విక్రయాలకు ప్రజల నుండి పెరుగుతున్న ఆదరణ దృష్టిలో ఉంచుకొని గురువారం నుండి నాణ్యమైన స్టీమ్డ్ రైస్ కేజీ రూ.49 నుండి రూ. 48కు, రారైస్ (బి.పి.టి/సోనా మసూరి రకం) కేజీ రూ.48 నుండి రూ. 47 కు, దేశవాళీ కందిపప్పు ధర కేజీ ఒక్కింటికి రూ.160 నుండి రూ.150 కు తగ్గించి విక్రయాలు జరుగుతున్నట్లు జెసి తెలిపారు. జిల్లాలోని మచిలీపట్నం, పెడన, చల్లపల్లి, కూచిపూడి, పామర్రు, ఉయ్యూరు, కంకిపాడు, గుడివాడ, గన్నవరంలలో ఉన్న రైతు బజార్లలో గల ప్రత్యేక కౌంటర్ల ద్వారా, పలు మార్టులలో కూడా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిపారు.

పింఛన్ల పంపిణీ

బందరులో పింఛను పంపిణీ చేస్తున్న కలెక్టర్

గుడివాడలో పింఛను పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా కలెక్టర్ డికే బాలాజీ గురువారం ఉదయం 6 గంటలకే మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో 6వ డివిజన్ చిలకలపూడిలో లబ్ధిదారు కొమ్మోజు విజయలక్ష్మి గృహం సందర్శించి, ఆమెకు నాలుగు వేల రూపాయల వితంతు పింఛను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 25 మండలాల్లో, మచిలీపట్నం నగరపాలక సంస్థ తోపాటు 4 మున్సిపాలిటీల 507 సచివాలయాలు 4331 మంది సచివాలయ ఉద్యో గులతో ఆగస్టు నెలకు 2,40,939 మంది లబ్ధిదారులకు రూ 102.16 కోట్ల రూపాయలు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : రాష్ట్రంలో పేదరికం లేని సమాజంగా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. గురువారం కోడూరులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ నాయకులు మర్రి గంగయ్య, కోట రాంబాబు, టిడిపి మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు, ఎంఈఓ రామదాసు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికెపాడు గ్రామాలలోఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ను గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పంపిణీ చేశారు.అలాగే బాపులపాడు మండలం వీరవల్లిలో పింఛన్ల పంపిణీలో టిడిపి రాష్ట్ర నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్, సర్పంచ్ పిల్లా అనిత రామారావు, ఉపసర్పంచ్ లంక అజయ్ కుమార్, ఎంపిటిసి అమతపల్లి సూర్యనారాయణ పాల్గొన్నారు. తెల్లవారుజామున ఉదయం 5 గంటలకే సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు లంకసురేంద్ర బాబు మోహన భేషర్ల, టిడిపి రాష్ట్ర నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్ , సర్పంచ్ పిల్లా అనిత రామారావు, ఉపసర్పంచ్ లంక అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డ రెండో వార్డ్ లో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్ర సుధాకర్, బండే రాఘవ, అడపా శ్రీనివాసరావు పాల్గొన్నారు అదేవిధంగా నాగాయలంక మండలం స్వర్ణ గొంది గ్రామంలో కూడా పింఛన్లను పంపిణీ చేశారు. **ప్రజాశక్తి - గుడివాడ** : పట్టణంలోని 33, 4వ వార్డులలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. మాజీ కౌన్సిలర్లు నెరుసు చింతయ్య, వసంతవాడ పెద దుర్గారావు, టిడిపి నాయకులు మిక్కిలినేని రమేష్, మున్సిపల్, సచివాలయం ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : మండలంలోని గండిగుంట ఎస్సీకాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఉపసర్పంచ్ దండమూడి రాంబాబు, టీడీపీ నాయకులు వల్లభనేని సత్యనారా యణ, మాజీసర్పంచ్ గుండె రాంబాబు, కొండాప్రవీ ణ్, జనసేన నాయకుడు ముప్పారాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉయ్యూరు 5, 10 వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీని మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని తాడిగడప బిజెఆర్‌నగర్, కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పెనమలూరు ఎంఎల్ఎ బోడే ప్రసాద్ పాల్గొన్నారు. టిడిపి జనసేనా సమన్వయ కర్త ముప్పా రాజా, తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్, ఈడుపుగల్లు సర్పంచ్ వంధిపాటి ఇందిరా, మాజీ ఎంపీపీ దేవినేని రాజా,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంత నిధులతో పింఛను అందజేత

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటశాల మండలం తెలుగురావుపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుత్తికొండ కళ్యాణ్, రవి బాబు 2024 ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహిం చారు. ఆ సందర్భంలో తెలుగురావుపాలెం గ్రామానికి చెందిన 63 సంవత్సరాల పెనుమత్స వెంకట స్వామి అనే వృద్ధుడు తనకి అర్హత వున్నా ప్రభుత్వం పెన్షన్ ఇవ్వడం లేదని కళ్యాణ్, రవి బాబు దగ్గర ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వారు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రాగానే వృద్ధాప్య పెన్షన్ ఇప్పించే బాధ్యత తీసుకుంటామని, ప్రభుత్వం నుండి పెన్షన్ వచ్చేవరకూ సొంతనిధుల నుండి వ్యక్తిగతంగా అయినా పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఆనాటి తమ హామీ మేరకు పార్టీ కార్యకర్తలు పద్మ, శ్రీకాంత్, బాలు తదితరుల ద్వారా ఆగస్టు నెల కు గాను రూ.4000 సొంత డబ్బులతో పెన్షన్ గురువారం అందించారు. ఈ సోదరులు గత రెండేళ్ల నుండి ఇదేవిధంగా తమ సొంత నిధులతో పమిడిముక్కల, మోపిదేవి, అవనిగడ్డ మండలాలలో సీనియర్ తెలుగుదేశం కార్యకర్తలకు ముగ్గురికి ప్రతినెలా క్రమం తప్పకుండా పెన్షన్ ఇస్తూ ఉండటం అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు.

కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి-బంటుమిల్లి : కేరళ రాష్ట్రంలోని వాయి నాడ్ ప్రాంతంలో జరిగిన ప్రళయానికి సానుభూతిగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బంటుమిల్లిలో గురువారం విరాళాలు సేకరిం చారు. పదివేల 478 రూపాయలను ప్రజల నుండి విరాళాలు సేకరించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గొరిజెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండల సి ఐ టి యు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు, బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ ,వ్యవసాయ కార్మిక సంఘం బంటుమిల్లి మండల అధ్యక్షులు బొడ్డు నాగరాజు, వృత్తిదారుల సంఘం నాయకులు పొదిలి వెంకన్న పాల్గొన్నారు.

రోడ్డు గుంతలమయం... ప్రమాదాలకు ఆస్కారం

ప్రజాశక్తి-వత్సవాయి: చిల్లకల్లు-వైరా రహదారిపై లింగాల కాజ్‌వే వద్ద గుంతలు పడి ప్రమాదాలకు నిలియంగా మారింది. చిట్యాల వైపు నుంచి వస్తుండగా లింగాల బ్రిడ్జి వద్ద మూడు చోట్ల గుంతలు పడటంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం ఈ రహదారి గుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో నిత్యం ఈ రోడ్డుపై రద్దీ పెరిగింది. బోనకల్ వైపు నుంచి పాల్వంచ, కొత్తగూడెం, మణుగూరు, సత్తుపల్లి, వైజాగ్, ఏలూరు, వైరా, ఖమ్మం తదితర గ్రామాల నుండి వాహనాలు నిత్యం వస్తూ పోతుంటాయి. జగ్గయ్యపేట వైపు నుంచి జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, కోదాడ, మిర్యాలగూడ, సూర్యాపేట తదితర ప్రాంతాల నుండి వాహనాలు తిరుగుతుంటాయి. జగ్గయ్యపేటలో

లింగాల బ్రిడ్జిపై గుంతలో నిలబడిన నీరు

సిమ్మెంటు ఫ్యాక్టరీలు ఎక్కువగా ఉండటంతో సిమెంట్ లోడ్‌లతో వైజాగ్, కొత్తగూడెం తదితర ప్రాంతాలకు భారీ వాహనాలు వెళ్తుంటాయి. కొత్తగూడెం, మణుగూరు, పాల్వంచ తదితర ప్రాంతాల నుండి బొగ్గు లోడ్‌లతో జగ్గయ్యపేట సిమెంట్ ఫ్యాక్టరీలకు వాహనాలు వస్తుంటాయి. వైజాగ్, కాకినాడ ఇతర ప్రాంతాల నుండి ఎర్రమట్టి లోడులతో లింగాల కాజ్‌వే పైనుండి జగ్గయ్యపేటలో ఉన్న హేమాద్రి, రాంకో, కాకతీయ సిమెంట్ ఫ్యాక్టరీలకు వాహనాలు అధిక సంఖ్యలో వెళ ్తుంటాయి. జగ్గయ్యపేట నుండి వైరాకు నిత్యం జగ్గయ్యపేట బస్సులు తిరుగుతున్నాయి. ఖమ్మం నుండి విజయవాడకు రోజుకు 12 ట్రిప్పులకుపైగా తిరుగుతున్నాయి. బ్రిడ్జి సమీపంలోకి వచ్చే సరికి గుంతలు పడటంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బి ఎఇని వివరణ కోరగా ప్రతిపాదనలు పంపడం జరిగిందని, నిధులు రాగానే రోడ్డు వేస్తామని చెప్పారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం

ప్రజాశక్తి-తిరువూరు: తల్లిపాలు బిడ్డకు అమతంతో సమానమని, బిడ్డ శారీ రక, మానసిక ఎదుగుదలకు కావలసిన కొవ్వులు, కార్బో హైడ్రేట్స్, ప్రోటీన్లు, విటమిన్లు తల్లిపాలలో సమృద్ధిగా ఉంటాయని ఆరోగ్య పర్యవేక్షకురాలు షేక్ ఆషాబీ అన్నారు. తిరువూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ రేష్మా బేగం ఆధ్వర్యంలో గురు వారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ వైద్యారోగ్య శాఖ ముద్రిం చిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. తల్లి ప్రసవించిన తర్వాత మొదటి రెండు మూడు రోజుల్లో వచ్చే ముర్రు పాలు బిడ్డకు రోగనిరోధక శక్తి పెంపొందించడానికి తోడ్పడతాయని ఇవి భవిష్యత్తులో ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీపీ యూనిట్ హెల్త్ విజిటర్ శ్యామల పాల్గొన్నారు.

ఆలయ పనులు పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 16వ వార్డులో గల పెద్ద రామాలయంలో పునర్నిర్మాణ పనులను గురువారం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పరిశీలించారు ఈ సందర్భంగా దేవస్థానం అధికారులను ఆలయ పునర్నిర్మాణ పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు ముమ్మరం

ప్రజాశక్తి-గంపలగూడెం: కొత్తపల్లిలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న పారిశుధ్య పనులను గురువారం మండల ప్రత్యేక

అధికారి వెంకటనారాయణ పరిశీలించారు. గ్రామం వ్యాప్తంగా పడుతున్న విస్తార వర్షాలతో మురుగునీరు నిలిచిపోయింది. దీనితో దోమలు, అపరిశుభ్రత, దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక అధికార పార్టీ నాయకులు గువ్వల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి తేళ్లూరి మురళి మురుగు నీటిని బయటకు పంపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ పరిస్థితుల్లో గురువారం జరుగుతున్న పనులను వెంకటనారాయణ పరిశీలించి, తగు సూచనలు చేశారు.

కొనసాగుతున్న వైద్య శిబిరం

ప్రజాశక్తి-మైలవరం: జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో మండలంలోని వెల్వడం గ్రామంలో వైద్య శిబిరం గురువారం నాల్గో రోజు కూడా కొనసాగింది. ప్రతి ఇంట్లో గ్రామ ఆరోగ్య సిబ్బంది యాంటీ లార్వాల్ యాక్టివిటీస్ ని చేస్తున్నారని పీహెచ్సీ అధికారి డాక్టర్ సునీల్ తెలిపారు. మురికిగుంటలో దోమల నివారణకు ఎఫెక్ట్ ద్రావణాన్ని కలుపుతున్నారని, డ్రైనేజీలో నీళ్లు నిలువ ఉన్నచోట్ల ఆయిల్ బాల్ తయారుచేసి కట్టడం జరుగుతుందని, పంచాయతీ సిబ్బంది పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కనిమేర్ల, పోరాట నగర్ గ్రామాల్లో కూడా ఇంటింటి సర్వే చేస్తున్నామన్నారు. గ్రామ ప్రజలందరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కోరారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-మైలవరం: ఉరేసుకొని వివాహిత మృతిచెంది సంఘటన వెదుర బీడం గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెదురుబీడంకు చెందిన కందుల పల్లవి (18) వెల్వడంకు చెందిన వెల్లంకి నానితో ఎనిమిది నెలల క్రితం వివాహమైంది. భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి పల్లవి పుట్టినిల్లు అయిన వెదురుబీడంలో ఉరేసుకుని చనిపోయింది. పల్లవి తండ్రి కందుల ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఏకత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-వీరులపాడు: పొన్నవరం గ్రామంలోని ఏకత్వ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు కె ధరణి, జి పూజిత, బి చైతన్య కుమార్, యు.రామ్‌తేజ 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగసూర్యవతి గురువారం తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఈ నెల 10, 11 తేదీల్లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో ఎన్టీఆర్ జిల్లా జట్టు తరుపున పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా సూర్యవతి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యతను ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ విద్యా విభాగాధిపతి విజయ్‌కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ మనోజ్ అమరనేని, వ్యాయామ ఉపాధ్యాయులు నాగమణి పాల్గొన్నారు.

ఆషాఢం సారె ఊరేగింపు

ప్రజాశక్తిం-జగ్గయ్యపేట: వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి సారె ఊరేగింపు పట్టణంలోని సీతారామపురం శ్రీ వాసవి అమ్మ వారి దేవస్థానం సెక్రటరీ పెనుగొండ సంపత్ కుమార్ ఇంటి వద్ద నుండి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఆయన సతీమణి శ్రీరాం శ్రీదేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానం చైర్మన్ కొంకిమళ్ల వెంకట నారాయణ, వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షురాలు వసా నాగమణి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం లక్ష్మి, పెనుగొండ సతీష్, పెనుగొండ రామకృష్ణ, కనక దుర్గ అమ్మ వారి దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యురాలు చక్క వరలక్ష్మి ప్రసాద్ పాల్గొన్నారు.

39వ డివిజన్‌లో పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-భవానీపురం: పశ్చిమ నియోజకవర్గంలో 39వ డివిజన్ నాలుగు స్థంభాల సెంటర్‌లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ లబ్దిదారులకు పింఛన్లు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ బటన్ నొక్కే ముఖ్యమంత్రిలా కాకుండా భరోసా నిచ్చే ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుని ఆదర్శంగా తీసుకొని జగన్ బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ టీడీపి అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణరావు, కె.శివశర్మ, కండవల్లి సాంబశివరావు, రెంటపల్లి



రవి, రుద్రారపు లీలా నాగరాజు, నెల్లూరు నాని, డివిజన్ జనసేన అధ్యక్షులు ఏలూరు సాయి శరత్ పాల్గొన్నారు.

మహిళా సమైక్య అధ్యక్షురాలిగా రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమైక్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మహిళా సమైక్య అధ్యక్షురాలిగా గద్దె రాజ్యలక్ష్మిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలుగా మిడిదొడ్డి సుబ్బమ్మ, కార్యదర్శి సయ్యద్ ఆదామ్ బీ, సంయుక్త కార్యదర్శి కొత్తపల్లి విజయమ్మ, కోశాధికారి భూక్య చెంచులక్ష్మిలు ఎన్నికయ్యారు.

వర్ల రామయ్య జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య పుట్టినరోజు సందర్భంగా ఆయనకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎస్సీ సెల్ కమిటీతో కలిసి జన్మదిన వేడుకలు గురువారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వర్ల రామయ్యకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్ బేగ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రామారావు, కార్యదర్శి కత్తి డేవిడ్, పుట్ల గోపాలం, కె. శివ, పెరుమాల్, తుడుము అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆటంకం కలిగించొద్దు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని టిడ్కో గృహాలకు వెళ్లే దారిలో స్థల వివాదం సృష్టించి అధికారులను ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర గురువారం పరిస్థితిని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ స్థలానికి సంబంధించి వివాదం ఏమైనా

ఉంటే కోర్టులో చూసుకోవాలని, ఇష్టారాజ్యంగా గుంతను త్రవ్వి ప్రజలకు ఆటంకం కలిగిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ శివకోటేశ్వరరావు, టౌన్ సర్వేయర్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని బలుసుపాడు గ్రామంలోని గురుధాం వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ దంపతుల షష్టిపూర్తి మహోత్సవ కార్యక్రమం సందర్భంగా గురువారం గెంటేల వెంకటరమణ ప్రతినిధుల ద్వారా పాఠశాలలోని విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజన సమయంలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వరరావు, జె వెంకటేశ్వర్లు, వి దుర్గాప్రసాద్, ఏ నరసింహారావు, టి సునీత, గురుధాం ప్రతినిధులు రాజా, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం : కొలికపూడి

ప్రజాశక్తి-తిరువూరు: వైరల్, డెంగ్యూ జ్వరాలతో పజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రజలకు సూ చించారు. ఇటీవల డెంగ్యూ జ్వరంతో ఇద్దరు మృతిచెందిన తిరువూరు మండలంలోని కాకర్ల గ్రామంలో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ గ్రామంలో ఇద్దరు చనిపోవడం బాధాకరమన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ ఇంటి ఆవరణలో పరిశుభ్రతను పాటించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో అణువణువు క్షుణ్ణంగా రోడ్లను, డ్రైనేజీలను పరిశీలించారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలను యుద్ధప్రాతిపదికన మెరుగుపరచాలని, దోమలు విజృంభించకుండా బ్లీచింగ్ చల్లి దోమల మం దు పిచికారి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మె ల్యే ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైతే సిసి రోడ్లు అవస రమో ఎస్టిమేషన్ వేసి తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. త్వర లోనే సీసీ రోడ్లు నిర్మాణ పనులు జరుగుతాయని గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

తల్లిపాలే బిడ్డకు ప్రథమ టీకా : కలెక్టర్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జెసి, తదితరులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : తల్లి ముర్రుబాలు బిడ్డకు మొదటి టీకా అని బిడ్డ జన్మించిన గంటలోపే తల్లిపాలు తాగించాలని జిల్లా కలక్టర్ డి కె బాలాజీ సూచించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆగస్టు ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు అవగాహన కార్యక్రమ ప్రారంభ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులను, బ్యానర్లను, కరపత్రములను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జన్మించిన మొదటి గంటలోపే కేవలం తల్లిపాలు బిడ్డకు జీవ రక్షక బిందువులని, బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లి పసుపు రంగులో ఉన్న చిక్కటి ముర్రుపాలు అమతం లాంట ివన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని, తల్లిపాలు శిశువును న్యూమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి రక్షణతో పాటు పిల్లలలో మేధస్సును మెరుగుపరచటలో తోడ్పాటునంది స్తుందన్నారు. తల్లిపాలు వల్ల అధిక రక్తపోటు, మధుమేహం, స్థూలకాయం వచ్చే అవకాశా లను చాలా మేరకు తగ్గిస్తాయన్నారు. తల్లిపాలు ఇచ్చే వారిలో రొమ్ము, గర్భాశయం, అండాశయ క్యాన్సర్ల

పమిడిముక్కల మండలంలో...

ప్రమాదం తక్కువగా ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఈ ఆవిష్కరణ కార్య క్రమంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ , జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ,జి. గీతాబాయి,ఆరోగ్య సర్వీసెస్ , జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుందరాచారి,గవర్నమెంట్ ప్రభుత్వ సాధారణ వైద్యశాల డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, జిల్లా ఆరోగ్య విద్య విస్తరణాధికారి బి. శివ సాంబి రెడ్డి ,బి .రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల విశిష్టత పై అవగాహన ర్యాలీని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ గోపాల్ నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ అనురాధ, అనిత, సత్యవతి, దివ్య పాల్గొన్నారు.**ప్రజాశక్తి-చల్లపల్లి** : గురువారం చల్లపల్లి ఏడవ నెంబర్ అంగ న్వాడీ కేంద్రంలో వారోత్సవాలను ఘనంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ సిహెచ్ ఆదిలక్ష్మి నిర్వహించారు.అంగన్వాడీ కార్యకర్తలు , కె. రమాకుమారి, సిహెచ్ హేమలత, కె. సత్యవతి, కే శివకుమారి,భవిత పాఠశాల ఉపాధ్యా యురాలు కె. గౌరీ, పాల్గొన్నారు. మండల పరిధిలోని లక్ష్మీపురం సెక్టర్ వక్కల గడ్డ 3 అంగన్వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ జె.విశ్రాంతం ఆధ్వర్యంలో జరిగిన తల్లిపాలు వారోత్స వాల్లో సర్పంచ్ వల్లూరి ఉమ ముఖ్య అతిథిగా పాల్గొని తల్లిపాలు విశిష్టతపై అవగాహన కల్పించారు. పి వసుంధర, అంగన్వాడీ కార్యకర్తలు ఎం.నాగ లక్ష్మి, నిర్మల, లక్ష్మి ఆశ వర్కర్ ఎం జయలక్ష్మి తల్లులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని నాయుడుపేట గ్రామంలో అంగన్వాడి కేంద్రం వద్ద గురువారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ పి.శేష కుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.రాజేశ్వరి పాల్గొని మాట్లాడారు. హెచ్‌వి పద్మ, ఎం ఎల్ హెచ్ పి పద్మజ, ఏఎన్ఎం సునీత, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి** : మండలంలోని వెంట్రప్రగడ, భూషణ గోళ్ళగ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సాలు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ ఎం శివ నాగమణి మాట్లా డుతూ మాట్లాడారు. భూషణ గోళ్ళ గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ్ కుమారి, సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి ఎంపీటీసీ పద్మజ , హెల్త్ సిబ్బంది, హెచ్ఎం అరుణ, వనజ, అంగనవాడి టీచర్ నాగమణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని పమిడిముక్కల అంగన్వాడి సూపర్వైజర్ ఉష అన్నారు. మండలంలోని వీరంకిలాకు ప్రాథమిక పాఠశాల వద్ద అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరంకిలాకు ప్రధానోపాధ్యా యురాలు సుధారాణి, అంగన్వాడి టీచర్లు విజయకుమారి, విజయనిర్మల, వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత హస్తకళా ప్రదర్శన

ప్రజాశక్తి-గన్నవరం : భారత సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రతిబింబంగా తయారు చేసిన వస్తువులతో రాయనగర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేత హస్త కళల ప్రదర్శన పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. మహిళలు, యువత, వృద్ధులు ఈ ప్రదర్శన తిలకించడంతో పాటు అందమైన వస్తు వులు కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు చేనేత, పోచంపల్లి, మంగ ళగిరి, ఉప్పాడ కాటన్ చీరెలు, దోవతులు తీసుకుంటున్నారు. యువతులు అందంగా కనిపిం చడానికి ఉపయోగపడే హస్త కళా వస్తువులు చూసి వాటిని కొనుగోలు చేస్తున్నారు. చెక్కతో పలు ఆకతుల్లో తయ రు చేసిన వస్తువులు అందరినీ ఆకర్షిస్తున్నాయి. కొయ్య బొమ్మలు, గాజు బొమ్మలు, కిచెన్ మెటీరి యల్ ఇతర వస్తువులన్నీ ప్రదర్శనలో పెట్టారు. గత వారం రోజులుగా జనాలు ప్రద ర్శనకు వస్తున్నారు. సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు హస్త కళా వస్తు ప్రదర్శన మహిళలతో కిట కిటలాడుతుందని నిర్వాహకులు చెప్పారు. ఇంకో ఐదు రోజులు మాత్రమే ఈ చేనేత హస్త కళా ప్రదర్శన ఉంటుందన్నారు.

అధ్వానంగా జడ్‌పి రోడ్డు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు నగర పంచాయతీ 5వ వార్డు దళితవాడలో నుండి కపిలేశ్వరపురం వెళ్ళే జిల్లా పరిషత్ రోడ్డు (డొంక రోడ్డు) వర్షాలు కురవడంతో రోడ్డు గుంటలు పడి అధ్వానంగా మారి నడవటానికి వీలులేకుండా ఉంది. గతంలో స్థానికవాసులు ప్రభుత్వ అధికారుల దష్టికి తీసుకెళ్లినా కూడా పట్టించుకోలేదు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ప్రారంభమైయ్యాయి. నిత్యం రైతులు,రైతుకులీలు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళే దారి కావడంతో తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. రోడ్డు ఇరువైపులా పిచ్చిమొక్కలతో నడవటానికి వీలులేకుండా వుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రొడ్డును భాగు చేయాలని స్థానికులు,రైతులు కోరుతున్నారు

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా డ్రైనేజీలు అబివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అధికారులకు సూచించారు. గురువారం అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని బంధలాయి చెరువు మైనర్ డ్రైనేజీ పరిశీలించారు. బందులాయ చెరువు అశ్వరావు పాలెం ఓటు మీద గ్రామాల పరిధిలోని పొలాల మురుగు నీటిని రత్నకోడు మేజర్ డ్రైనేజీలోకి మళ్లించే బందలాయి చెరువు మైనర్ డ్రైనేజీ ఆరు కిలోమీటర్ల పొడవున అభివద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల పురోగతిని డ్రైనేజీ శాఖ చల్లపల్లి సబ్ డివిజన్ పులిగడ్డ వెంకటేశ్వరరావు వివరించారు. షార్ట్ టెండర్ పద్ధ తిలో పనులు చేపట్టిన నేపథ్యంలో రైతులకు పూర్తి స్థాయిలో ప్రయోజనం కలిగేలా పనులు నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వరరావు డి ఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు : మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటీయు మండల కార్యదర్శి కడవకొల్లు రామరాజు డిమాండ్ చేశారు. గురువారం మండల విద్యాశాఖ అధికారులకు మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం మండల నాయకులతో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు సంబంధించిన మెనూ లో పలు రకాల మార్పులు చేసిందని, దానికి అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్ సిలిండర్ల ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని, వంట పాత్రలు, యూనిఫాం రెండు జతలు (కాటన్) ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

అధ్యక్షురాలు సిహెచ్ లక్ష్మి, ఉపాధ్యక్షులు షేక్ మహబూబీ, నాయకులు నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాలకోటయ్య కృషి అభినందనీయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించడానికి నవ చైతన్య కళా సంక్షేమ సంఘం చైర్మన్ బాలకోటయ్య చేస్తున్న కషి అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం అవనిగడ్డ లోని సనకబుచ్చి కోటయ్య విజ్ఞాన భవనంలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాడ శేషు బాబు, మాజీ ఎంపిపి బం డే కనకదుర్గ, టిడిపి వాణిజ్య విభాగం నాయకులు బండే రాఘవ లా చేతుల మీదుగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మత్స్యకారుల భవనం షాదీ ఖానా మండలిపురం ప్రాంతాలలో ఉచిత కుట్టు శిక్షణ శిబిరాలలో మూడు నెలల పాటు శిక్షణ పొందిన 100 మందికి పైగా మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను టిడిపి మైనార్టీ సెల్ విభాగం రాష్ట్ర నాయకులు షేక్ బాబావాలి, సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరాంజనేయులు, అవనిగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు బోలెమ్ రామారావు, విశ్వనాథపల్లి పాప, షేక్ ఖలీల్ ,కళాకారులు నందేటి శ్రీను, పార్లమెంటు స్థాయి కోశాధికారి వేణు పాల్గొన్నారు.

మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

బ్యాగులు, పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

బ్యాగులు, పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : తల్లికి వందనం వంటి పథకాలు అమలు చేయబోతున్న ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత నిచ్చి బడుగు, బలహీన వర్గాల పిల్లల విద్యాభివద్ధికి కట్టు బడిఉందని ఆకునూరు సర్పంచ్ గోలి వసంతకుమార్ అన్నారు. ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 210 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన బ్యాగులు, పుస్తకాలు గురువారం పంపిణీచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయశ్రీ, కళాశాల అభివద్ధి కమిటీ సభ్యుడు కాకాని శ్రీనివా సరావు, వెలగపూడి వెంకటేశ్వరరావు. పొట్లూరి మురళి, తాతబ్బాయి పాల్గొన్నారు.

బీమా, పిఎఫ్ కల్పించాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : భవన నిర్మాణకార్మికులకు భీమా, పి.యఫ్ సౌకర్యం కల్పించాలని ఏపిబిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)అనుబంధ కష్ణా జిల్లా కన్వీనర్ కొమ్ముల సురేష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏలూరు రోడ్డులోని సిపిఐ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కార్మికుల జీవితా లను నాశనం చేసే జి.ఓనెం 1214ను తక్షణమే రద్దు చేయాలన్నారు. నూతనంగా వచ్చిన ప్రభుత్వం వెంటనే సంక్షేమ బోర్డుకు తగినంత నిధులు కేటాయించి, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

104 వైద్య సేవలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని విన్నకోట సచివాలయం వద్ద 104 ద్వారా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరం ద్వారా 100 మందికి డాక్టర్ ఎం. యశస్విని వైద్య సేవలను అందించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాంచారమ్మ, ఎమ్మెల్ హెచ్ పి శతి, ఆశాలు, 104 సిబ్బంది చార్లెస్, ప్రకాష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

ప్రజాశక్తి-భవానీపురం: రోడ్డు ప్రమాదంలో చిట్టినగర్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ అక్కడికక్కడే మృతిచెందగా కుమారుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చిట్టినగర్‌లో బాయన లావణ్య (53) కుటుంబం నివాసం వుంటున్నారు. లావణ్య ఆమె కుమారుడు బైక్‌పై గురువారం ప్రయాణిస్తుండగా సితార జంక్షన్ బైపాస్ రోడ్డు నుండి ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డు నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద వెనుక నుంచి రైల్వే డిపార్ట్‌మెంట్‌కి చెందిన లారీ ఢీకొంది. దీంతో లావణ్య అక్కడికక్కడే మృతిచెందారు. కుమారుడికి గాయాలయ్యాయి. లావణ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి భవానీపురం సిఐ ఉమామహేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోస్టుల భర్తీలో అక్రమాలు

విచారించాలని విఎంసి కమిషనర్‌కు టిడిపి వినతి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థలో ప్రజారోగ్య విభాగం, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ఉద్యానవన విభాగాల్లో "ఆప్కాస్" ద్వారా గత ఏడాది భర్తీ చేసిన 159 పోస్టులలో భారీ మొత్తంలో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న 159 పోస్టుల భర్తీలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని కోరుతూ నగర కమిషనర్ ధ్యానచంద్రకు టిడిపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావుతో కలిసి నెల్లిబండ్ల బాలస్వామి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ...విఎంసిలోని ప్రజారోగ్య విభాగం, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ఉద్యానవనం విభాగాల్లో ఖాళీగా ఉన్న 159 పోస్టుల భర్తీ చేసే అంశంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, గత వైసిపి ఎమ్మెల్యేలు వాటాలు వేసుకొని పంచుకొని ఒక్కొక్క పోస్టుకు రూ. నాలుగు లక్షల నుంచి ఐదు లక్షల వరకు రేటు పెట్టి బహిరంగంగా అమ్ముకోవడం జరిగిందన్నారు. ఈ వ్యవహారంలో వైసిపి కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్లు కూడా భాగస్వామ్యం ఉందని గుర్తు చేశారు. 159 పోస్టుల కోసం నాలుగు వేల మంది నిరుద్యోగులు ఈ పోస్టుల కోసం దరఖాస్తులు చేసుకున్నారని గుర్తు చేశారు. అవుట్ సోర్సింగ్ విధానంలో "ఆప్కాస్" ద్వారా భర్తీ చేస్తున్నట్లు విఎంసి అధికారులు గత ఏడాది వెల్లడించారన్నారు. అయితే వీటి భర్తీకి కాల్ లెటర్స్ పంపించి, ఇంటర్వ్యూలు కూడా నిర్వహించారన్నారు. భారీ మొత్తంలో అక్రమాలు చోటు చేసుకున్న ఈ పోస్టుల భర్తీని నిలుపుదల చేసి, మళ్లీ తిరిగి ఆ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వేయాలని కోరారు. పారదర్శకంగా ఈ పోస్టులను భర్తీ చేయడానికి నగర కమిషనర్ ధ్యానచంద్ర చొరవ చూపాలని కోరారు. అర్హులకు పోస్టులు వచ్చే విధంగా ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోస్టుల అమ్మకానికి సంబంధించి జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ ద్వారా ఫిర్యాదు చేస్తామని బాలస్వామి అన్నారు.

ఎస్‌సి వర్గీకరణ పట్ల హర్షం

ప్రజాశక్తి-నందిగామ: సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా గురువారం తీర్పు వెలువరించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. బార్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ ఆధ్వర్యంలో నందిగామ కోర్టు భవన సముదాయం ఆవరణలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎక్కిరాల హనుమంతరావు, సీనియర్ న్యాయవాదులు కాట్రా సత్యనారాయణ, దాదా హుస్సేన్ పాల్గొన్నారు. **తిరువూరు:** ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నాయకులు తిరువూరు మధిర రోడ్డులోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శీలం రామారావు, మునియ్య తదితరులు పాల్గొన్నారు. **విసన్నపేట:** విసన్నపేటలోని దళితవాడలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల మాజీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రెల లాజర్, ఎమ్మార్పీఎస్ మాజీ మండలాధ్యక్షుడు పల్లెపాం లక్ష్మయ్య, మల్లాది వీరయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించొద్దు : డిసిపి

మాట్లాడుతున్న డిసిపి చక్రవర్తి

ప్రజాశక్తి-విజయవాడ: ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించినట్లయితే ఆటో డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ డిసిపి కె.చక్రవర్తి అన్నారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో ఆటో యజమానులు, డ్రైవర్లలతో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిసిపి మాట్లాడుతూ ట్రాఫిక్‌సమస్య తలెత్తకుండా ఆటో డ్రైవర్లు సహకరించాలని కోరారు. ఎవరయితే నిబంధనలకు విరుద్ధంగా డ్రైవింగ్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఆటో డ్రైవర్ అవగాహన కల్గి ఉండాలన్నారు. సమర్ధవంతమైన డ్రైవర్‌లను నియమించాలని, ఎప్పటికప్పుడు వాహన ఫిట్నెస్ చూసుకోవాలని, ఆటోలను ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేయరాదని అన్నారు.ఎవరైనా ఫిట్నెస్ సరిగా లేకున్నా, డ్రైవర్ లు ఎక్కడ పడితే అక్కడ ఆటోలను ఆపి ఇతర వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది కలిగించిన చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఆటోలను పబ్లిక్ రోడ్డు పై కాకుండా పార్కింగ్ ప్రాంగాణాలలోనే పార్కింగ్ చేసుకోవాలన్నారు. దీని వలన ఇతరులకు అసౌకర్యం కలుగకుండా ఉంటుందన్నారు. ఆటో డ్రైవర్లు మద్యం, ఇతర మత్తు పదార్ధాలు సేవించకుండా ఉండాలన్నారు.

48 మందికి జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ: మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై పోలీసు అధికారులు గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 48 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత ఆరవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి జి.లెనిన్ బాబు, ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున, మిగిలిన 43 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారు. వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు తెలిపారు.

బిసి హాస్టల్లో మరుగుదొడ్లు అధ్వానం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ బిసి బాలుర హాస్టల్‌లో మరుగుదొడ్లు దుర్భరంగా వుండటంతో విద్యార్థులు అవస్థ లు పడుతున్నారు. హాస్టల్ పై అంతస్తు లో వుండటంతో విద్యార్థులు పైకి ఎక్కి దిగటానికి ఇబ్బందులు పడుతున్నారు. సపోర్ట్ వాల్స్ కింద వరకు లేకపోవుట వల్ల పై నుంచి కిందికి దిగటం, పైకి ఎక్కడానికి విద్యార్థులు అవస్థ లు పడుతున్నారు. విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. విద్యార్థులకు ఆహారము అందించటం లో మెను సక్రమంగా పాటించటం లేదని విద్యార్థులు వాపోతున్నారు. నీళ్ల చారు, లూజు పప్పు తిన లేక అవస్థలు పడుతున్నారు. చికెన్, కోడి గుడ్డు సమపాళ్లలో అందటం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్ వార్డెన్ అందుబాటులో లేకుండా విజయవాడ, నందిగామ తిరుగు తున్నారని విద్యార్థులు వాపోతున్నారు. విద్యార్థులు పడుకునే గదులలో ఫ్యాన్లు సక్రమంగా లేకపోవటం తో దోమలు కుడుతున్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గదికి రెండు ఫ్యాన్లు పెట్టించాలని విద్యార్థులు, కోరుతున్నారు. ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ హాస్టల్ వుండగా, ప్రైవేటు భవనాలలో బిసి బాలుర హాస్టల్ ఏర్పాటు చేయడం పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

14వ వార్డులో కమిషనర్ పర్యటన

చెత్త డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ 14వ వార్డులో ఇన్‌చార్జ్ చైర్ పర్సన్ ఓర్సు లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కె.హేమ మాలిని, వార్డు కౌన్సిలర్ కామసాని సత్యవతి పర్యటించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ దోమల నివారణకు వార్డులో చేపడుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ ని అడిగి తెలుసుకున్నారు.వెక్టార్ కంట్రోల్ మేథడ్ ప్రకారం వార్డులలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఖాళీ స్థలాలలో పెరుగుతున్న పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని వార్డు కౌన్సిలర్ వారు సూచించారు. వారి సూచనల మేరకు నోటిసులు జారీ చేయవలసినదిగా సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. వార్డులో ప్రణాళిక బద్ధంగా దోమల మందు పిచికారిని నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు మార్జిన్ కి ఇరువైపులా పెరుగుతున్న పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం, సీనియర్ టిడిపి నాయకులు కొండూరు వెంకటరమణ పాల్గొన్నారు.

చెత్త డంపింగ్ యార్డు పరిశీలన

నందిగామ మధిర రోడ్డులోని చిన్న బ్రిడ్జి వద్ద ప్రైవేటు వ్యక్తులు చెత్త వేస్తుండంతో ఫిర్యాదు రావడంతో మునిసిపల్ కమిషనర్ కె.హేమ మాలిని గురువారం వాగు బ్రిడ్జి ని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆ ప్రాంతంలో చెత్తను మొత్తం బాబ్ కాట్ తో తొలగించి చెత్తను డంపింగ్ యార్డు కు తరలించారు. ప్రైవేట్ వ్యక్తులు ఆ ఏరియాలో చెత్త వేయకుండా పర్యవేక్షించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.చెత్తను తొలగించిన ప్రాంతములో సున్నం,బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు , ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం పాల్గొన్నారు.

సామాజిక పింఛన్లు పంపిణీ

ఎన్‌టిఆర్ జిల్లాలో సచివాలయ సిబ్బంది స్థానిక ఎంఎల్‌ఎలు, కూటమి ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం పింఛన్లను పంపిణీ చేశారు. ఉదయం ఆరు గంటల నుంచే పింఛన్లు చేయడం ప్రారంభించారు.

కంచికచర్ల: కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామంలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఇంటింటికి తిరిగి సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక పాల్గొన్నారు. **మైలవరం:** జి.కొండూరు మండలంలోని వెలగలేరు, కవులూరు గ్రామాల్లో స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ పింఛన్లు పంపిణీ చేశారు. జి.కొండూరు మండల వ్యాప్తంగా 8,728 మంది లబ్ధిదారులకు రూ.3,67,92,000 అందజేశారు. **వత్సవాయి :** మండలంలోని మంగొల్లు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పింఛన్లు అందజేశారు. **జగ్గయ్యపేట:** మండలంలోని షేర్ మహమ్మద్‌పేట గ్రామంలో, పట్టణంలో శాంతినగర్‌లలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పింఛన్లు పంపిణీ చేశారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి మున్సిపల్ కమిషనర్ వై.శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 5305 పెన్షన్లు ఉండగా 5,145 పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. 97 శాతం పంపిణీ మొదటి రోజు జరిగిందని చెప్పారు. ఇబ్రహీంపట్నం మండలానికి సంబంధించి 86.01 శాతం పంపిణీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి తెలిపారు. **తిరువూరు:** స్థానిక 10వ వార్డులో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తిరువూరు పట్టణంలోని 4,346 ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సచివాలయ, నగర పంచాయతీ సిబ్బంది ద్వారా పంపిణీ చేశారు. 95 శాతం పెన్షన్లు పంపిణీ జరిగినట్లు కమిషనర్ జి.లోవరాజు తెలిపారు. తిరువూరు మండలంలో 6,685 పెన్షనర్లు ఉండగా 97 శాతం పంపిణీ జరిగినట్లు ఎంపీడీవో నాగేశ రరావు తెలిపారు. **నందిగామ:** నందిగామ పట్టణం 7, 9, 20 వార్డులలో, అంబారుపేట గ్రామంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎ.రవీంద్ర, మున్సిపల్ కమిషనర్ కె.హేమమాలిని పాల్గొన్నారు.

కంచికచర్లలో...

మైలవరంలో...

వత్సవాయిలో...

రుణాలందక రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి - గన్నవరం : పేద రైతులు ఎన్నో ఆశలతో వ్యవసాయం మొదలు పెట్టారు. అష్టకష్టాల కోర్చి నాట్లు వేస్తున్నారు. ఇప్పటికే ఎకరానికి ఏడు వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. బ్యాంకర్లు ఒక రూపాయి రుణం ఇవ్వలేదు. పెట్టుబడి అంతా వడ్డీ వ్యాపారుల వద్ద తెచ్చారు. నూటికి మూడు రూపాయలు వడ్డీ చెల్లించాలి. ఆలస్యమైతే నాలుగుకు పెరుగుతుందని తెలిపారు. పంట రుణాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. నిబంధన పేరిట బ్యాంకర్లు రిక్త హస్తాలు చూపుతున్నారు. సాగులో ఎరువులు వేయాల్సిన అవసరం వచ్చింది. మార్కెట్లో వాటి ధరలు పెరగటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతిలో చిల్లిగవ్వలేకపో వటంతో వాటిని ఎలా కొనాలో అర్థం కావటం లేదని మదన పడుతున్నారు. అర్హులకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో బ్యాంకర్లు కౌలుదారులకు రుణాలు ఇవ్వటం లేదు. కమర్షియల్ బ్యాంకర్లు పేద రైతులతో ఆటలు ఆడుతున్నారు. గన్నవరం, తేలప్రోలు, సూరంపల్లి, బాపు లపాడు, ఆరుగోలను తదితర గ్రామాల్లోని బ్యాంకర్ల నిర్లక్ష్యంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చే స్తున్నారు. మరో వైపు పాలకులు అన్నదాతల జీవితాలతో ఆడుతున్నారు. అధికారులు కూడా అలక్ష్యం చేయటం తగదని వారంటున్నారు. ఇప్పటికైనా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని విన్నవిస్తున్నారు.

బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నాం : తిరివీధి రాంబాబు

రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించటంలేదు. రెండు ఎకరాలు సొంతది, రెండు ఎకరాలు కౌలుకు చేస్తున్నాం. పెట్టుబడి రూ.50 వేలు కావాలి. ఎకరానికి రూ.25 వేల చొప్పున రుణ పరపతి కల్పిస్తామని ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. కానీ బ్యాంకులు రూపాయి ఇవ్వటం లేదు. అదేమంటే నిబంధనలు అంటూ తిప్పుకుంటున్నారు.

అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాం : రెడ్డియ్య

కౌలుదారులంటే అధికారులకు లెక్క లేకుండా పోతుంది. పోరాటాలు చేస్తే పాలకులు దిగొచ్చి గుర్తిం పు కార్డులు ఇచ్చారు. వాటితో రుణం పొందొచ్చని ఆశ పడ్డాం. బ్యాంకర్లు నిరాశే మిగిల్చారు. గతంలో తీసుకున్న రుణాలు చెల్లిస్తే వెంటనే రుణాలు ఇస్తామన్నారు. కట్టిన తర్వాత రుణం ఇవ్వటం కుదరదని అంటున్నారు. ఏం చేయాలో అర్థం కావటంలేదు. మూడు ఎకరాల్లో సాగుకి రూ.75 వేలు దాకా కావాల్సిఉంది.

బ్యాంకర్లు సాకులు చెబుతున్నారు : ఎ. సాంబశివరావు

వ్యవసాయం మొదలు పెట్టి నాటికి చేతిలో చిల్లి గవ్వ లేదు. అంతకు ముందు తిప్పుకుని కొంత చేతుల్లో పెట్టారు. బ్యాంకర్లు ఇస్తారని బయట అప్పులు తెచ్చి పెడుతున్నాం. బ్యాంకుల దగ్గరకు వెళితే సాకులు చెబుతున్నారు. ఇప్పటికైనా రుణాలు ఇచ్చి ఆదుకోవాలి.

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

ప్రజాశక్తి - గుడివాడ : ఎస్సీలలో ఉప కులాల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు కట్టబెడుతూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో దేశంలో రిజర్వేషన్ల అమలులో సరికొత్త అధ్యాయం మొదలవుతుందని రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ నాయకులు కంచర్ల సుధాకర్, విక్టర్‌పాల్, చెంపటి సైమన్, కంపాల బాబూరావు, మామిళ్ళ ఏలీషా, తాళ్ళూరి ప్రశాంత్, కొండమల గంగాధర్, పైడిముక్కల వంశీలు అన్నారు. గురువారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును ఇవ్వడం పట్ల కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నాయకులు అత్తాటి సాల్మన్, కొడాలి బాలు, గంధం సైమన్‌బాబు, అద్దంకి కమల్, వేశపోగు సుందరయ్య, మామిళ్ళ రాజేష్, తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండల టిడిపి కార్యాలయంలో మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మచిలీపట్నం పార్లమెంటరీ ఎస్సీ సెల్ నాయకులు డప్పులపూడి నాగేశ్వరరావు, కంకిపాడు మండల టిడిపి ప్రెసిడెంట్ సుదిమల్ల రవీంద్ర, ఎస్సీ సెల్ నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గన్నవరం : సుప్రీం కోర్ట్ తుది తీర్పు అనుసరించి తెలంగాణా ప్రభుత్వం వలే ఈ విద్యా సంవత్సరంలోనే వర్గీకరణ అమలు జరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర రెల్లి ఉద్యోగుల సంఘము ప్రధాన కార్యదర్శి ధనియాల నాగరాజు విజ్ఞప్తి చేశారు. అలా జరిగితే ఎంతో మంది విద్యార్థుల జీవితాలలో చంద్రబాబు వెలుగు ప్రసాధించిన వారవుతారని నాగరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. వర్గీకరణ ఉద్యమ నేత మందా కృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఘంటసాల : గ్రామీణ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం యూనియన్ బ్యాంక్ అందిస్తున్న వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణను వినియోగిం చుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. డాక్టర్ పట్టాభి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సౌజన్యంతో యూనియన్ బ్యాంక్ వారి సహకారంతో మండల పరిధిలోని చిట్టూర్పు గ్రామంలో నార సంచుల తయారీ శిక్షణ ముగింపు, సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారికి గ్రామాల్లో మరింత ఎక్కువ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. శిక్షణ పొందిన వారు తయారు చేసే ఉత్పత్తులు విక్రయించే విధంగా కృషి చేయాలని బ్యాంక్ల ద్వారా రుణాలు మంజూరు చేసి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలన్నారు. యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకట్రావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా 23 కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. అంతేకాకుండా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి వ్యక్తిగతంగా రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, ఎంపిడివో మారుతి శేషమాంబ, మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు గుత్తికొండ వరప్రసాద్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన సేవా సమితి సభ్యులు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య పుట్టినరోజు సందర్భంగా వర్ల రామయ్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తట్టుకూరి రమణ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పండ్ల మొక్కలను నాటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పశు వైద్యశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పండ్ల కాసే మొక్కలను సేవా సమితి సభ్యులు నాటారు. గ్రామ టిడిపి అధ్యక్షుడు గొర్రెపర్తి గోపయ్య, నెక్కలపూడి మురళి, తూమటి సుధాకర్, భరత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి మోపిదేవి : వర్షాకాలం సీజన్లో అస్తవ్యస్తంగా తయారైన అయోధ్య కరగట్ట రహదారిని జెసిబి తో చదును చేసే అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు టేకుపల్లి కి చెందిన తెలుగుదేశం నాయకులు మాజీ సర్పంచ్ అంబటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రైతులు తమ పొలం పనులు త్వరగా ముగించుకుని ఇళ్లకు చేరుకోవడానికి ఈ మార్గం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి-కోడూరు : అవనిగడ్డ నియోజకవర్గం కోడూరులోని శ్రీ దాన శక్తి ఆర్యవైశ్య ప్రార్థన మందిరంలో ఈనెల 3వ తేదీ శనివారం లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ వారు 8వ జాబ్ మేళాను టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వారి సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత పూతబోయిన అయ్యప్ప స్వామి మాట్లాడుతూ దివిసీమ మారుమూల గ్రామాల్లో ఉన్న విద్యార్థుల టాలెం ట్‌ను వెలికి తీసే కార్యక్రమంలో భాగంగా ఎనిమిదవ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన 7 జాబ్ డ్రైవ్ లలో సుమారు 300 మంది యువత శిక్షణ తీసుకుని ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరా లలో ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఈ జాబ్ డ్రైవ్ లో ఎంపికైన యువతకు ఉచిత స్వల్పకాలిక శిక్షణ ఇచ్చి, ఉద్యోగం ఇస్తామన్నారు.కావున దివిసీమ ప్రాంత యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

రక్తహీనత నివారణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : గర్భిణీలు, కౌమార బాలికల్లో రక్తహీనత (అనీమియా) నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశమై అమలు చేస్తున్న వివిధ పథకాలు, నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రస్తుత పరిస్థితుల్లో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ముందస్తు వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విషపూరిత పాముకాటు కేసులు పెరగటానికి అవకాశం ఉందని, ఆలస్యం చేయకుండా వెంటనే చికిత్స చేయా లన్నారు. యాంటీ స్నేక్ వీనం ఇంజక్షన్లు తదితర అవస రమైన మందులను అందుబాటులో ఉంచాలని సూచిం చారు. తాగునీటి పైపులు లీకై మురుగు నీరుతో కలుషి తమై అతిసార వ్యాధులు (డయేరియా) ప్రబల కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికా రులకు సూచించారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

సాయం అందిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం ఘంటసాల గ్రామంలో రెండు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్ని ప్రమాదంలో కట్టుబట్టలతో నిరాశ్రయులుగా మిగిలిన అమృతం నాంచారమ్మ, అమృతం బుడ్డెమ్మ, అమతం యేసమ్మ, అమతం వెంకమ్మ బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ హైజెనిక్ కిట్లు, వంట పాత్రలు, బకెట్లు, టార్పాలిన్లు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ భవిరి శంకర్ నాథ్, జిల్లా కోశాధికారి కొండపల్లి రామ బాలాజీ, కోఆర్డినేటర్ ఎస్.హరికృష్ణ, మొవ్వ చల్లపల్లి మండలాల రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు బెల్లంకొండ, వెంకటేశ్వరరావు నడకుదురు లీలా బ్రహ్మేంద్ర పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.మారుతి శేషమాంబ, ఘంటసాల సర్పంచ్ బి.వెంకటేశ్వరమ్మ, ఇన్చార్జి తహసీల్దారు చప్పిడి చిట్టిబాబు, ఎస్ఐ ప్రతాప్ రెడ్డి పాల్గొని బాధితులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు, సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నాలుగు గహాలు అగ్నిప్రమాదంలో దగ్ధం కాగా రెడ్ క్రాస్ సొసైటీ వారు అందించిన సహాయం మరువలేనిదని అన్నారు.

గుడివాడ తహశీల్దార్‌గా రామకోటేశ్వరరావు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వి.రామకోటేశ్వరరావుకు రెవెన్యూ అధికారులు, వి.ఆర్వోలు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గుడివాడ మండల తహశీల్దార్‌గా వి.రామకోటేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామ కోటేశ్వ రరావు రెవిన్యూ అధికారులు, వీఆర్వోలు, ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

గుడ్లవల్లేరు ఎంపిడిఒగా కృష్ణవేణి బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు నూతన ఎంపీ డీవోగా డి కృష్ణవేణి గురువారం బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ డ్యూటేషియల్ డిపార్ట్మెంట్ నుండి తొలిసారిగా గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను ఈవోపీఆర్డి కె దిలీప్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలిపారు. అలాగే మండల కార్యదర్శులు ఏజెయల్ నరసింహారావు, ఎస్ రమేష్, ఎలీషా రావు, విజయ్, మండల పరిషత్ ప్రజా ప్రతినిధులు, సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు.

తహశీల్దార్ రామకృష్ణకు వీడ్కోలు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు తహశీల్దార్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న ఎం. రామకృష్ణ కు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఎన్నికల వంటి కీలక సమయంలో రామకృష్ణ అందించిన సేవలను కొనియాడారు. గొడవర్రు వీఆర్వో నిర్మలా కుమారి పదవి విరమణ చేయడంతో పాటు ఆర్ఐ రాఘవరావు బదిలీపై వెళ్ళడంతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓల సంఘం ప్రతినిధులు ఏడుకొండలు, ప్రసాద్ లు పాల్గొన్నారు.

కెవి రమణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : ఎంత ఎదిగినా ఒదిగిన కెవి రమణ ఎంతో మందికి ఆదర్శమని పలువురు పెద్దలు పేర్కొన్నారు. కె.వి.ఆర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రటరీ కెవిఆర్ కిషోర్ ఆధ్వర్యంలో గన్నవరానికి చెందిన ప్రముఖ న్యాయవాది కలపాల వెంకటరమణ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. వాలీబాల్ క్రీడాకారులు ఏర్పాటు చేసిన కేక్ ను రమణ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్రీడాకారుల అభ్యున్నతికి కృషి చేస్తున్న కిషోర్ ను అభినందించారు. జీవితంలో ఎంత సంపాదించామనేది ముఖ్యం కాదని, ఎంతమందికి సహాయం చేశామనేది ముఖ్యమని పేర్కొన్నారు. సొంత లాభం కొంతమంది పొరుగు వానికి పాటుపడవోయ్ అన్న దానిని ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ప్రముఖ డాక్యుమెంట్ రైటర్ కెవిఆర్ కిషోర్ మాట్లాడుతూ వెంకటరమణ ఆశయాల బాటలో ముందుకు సాగుతామన్నారు. గన్నవరంలో క్రీడా మైదానం అభివృద్ధికి, జిమ్ ఏర్పాటుకు, క్రీడాకారుల అభ్యున్నతికి తన సొంత నిధులు లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. ఇదే తీరును భవిష్యత్తులోనూ కొనసాగిస్తామన్నారు. సేవా భావం అనేది రమణ అన్న నుంచే అలవడిందని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పొట్లూరి బసవరావు, గన్నవరం ఉప సర్పంచ్ పాలడుగు నాని, టిడిపి నాయకులు, ప్రముఖులు, యువకులు, అభిమానులు, షటిల్ వాలీబాల్ క్రీడాకారులు, పి.ఈ.టి లు పాల్గొని రమణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

క్రికెట్ కిట్టు అందజేత

ప్రజాశక్తి-విసన్నపేట: విస్సన్నపేట మండలం తాతకుంట్ల

గ్రామంలో క్రికెట్ క్రీడాకారులు ఎన్‌ఆర్‌ఐ గిరిని క్రికెట్ కిట్టును అడిగారు. దీంతో ఆయన ఇచ్చిన హామీ ప్రకారం గురువారం తాతకుంట్ల గ్రామ క్రికెట్ టీమ్ సభ్యులకు క్రికెట్ కిట్టు అందజశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు గిరికి ధన్యవాదాలు తెలిపారు.

చర్చి నిర్మాణానికి వితరణ

స్థానిక సిఎస్‌ఐ టౌన్ చర్చి పునర్నిర్మాణానికి ఎన్‌ఆర్‌ఐ గిరి లక్ష రూపాయలు వితరణ అందించారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు, రాయల సుబ్బారావు, అనుమోలు శివ బాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆషాఢం సారె సమర్పణ

ప్రజాశక్తి-వత్సవాయి: మండల కేంద్రమైన వత్సవాయి గ్రామంలో శ్రీ చక్ర వాసవి కన్యకా పరమేశ్వరి దేవి సహిత నవ

ఉప ఆలయంలో క్షేత్ర ప్రాంగణంలో వేంచేసి ఉన్న అమ్మవార్లకు ఆషాఢ మాసం సందర్భంగా గురువారం మహిళలు సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం వాసవి అమ్మవారిని వెండి చీరలో అలంకరించి, మహిళా యాత్రికులు ప్రత్యేక పూలతో పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.

అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్ పరిధిలోని పెన్షన్‌దారులకు సిపిఎం ఫ్లోర్‌లీడర్, 50వ డివిజన్

కార్పొరేటర్ బోయి సత్యబాబు గురువారం పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంగా గత ప్రభుత్వం అర్హులకు పెన్షన్లు మంజూరు చేయకుండా పాత వారివి కూడా రద్దుచేసి తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. వద్ధులు, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళల వారికి వెంటనే ఈ ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం ఆరు గంటలకే పెన్షన్లు పంపిణీ ప్రారంభించిన సచివాలయం సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివద్ధి సంస్థ (ఎపిఎస్‌ఎస్‌డిసి) నిర్వహిస్తున్న డొమెస్టిక్ బయోమెట్రిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు ట్రైనర్‌గా పని చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇళ్ల రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్హత ఉండాలని, ఎమ్మెస్ ఆఫీస్‌లో అనుభవం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని, మరిన్ని వివరాల కోసం 8247766718కు సంప్రదించాలని తెలిపారు.

బీమా చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వత్సవాయి మండలం లింగాల గ్రామ

సచివాలయ కన్వీనర్ అంబోజి వెంకటకృష్ణ మృతిచెందారు. బాధిత కుటుంబానికి మంజూరైన రూ.5 లక్షల భీమా చెక్కును మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను గురువారం పట్టణంలోని ఆయన స్వగృహంలో కుటుంబసభ్యులకు అందజేశారు.

ఘనంగా పివిపి మాల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

నగరంలోని బందరు రోడ్డు పీవిపి మాల్ పదో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీవీపి సంస్థల అధినేత ప్రముఖ పారిశ్రామిక వేత్త పొట్లూరి వీరప్రసాద్‌తో పాటు పలువురు పారిశ్రామిక వేత్తలు , నగర ప్రముఖులు పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా రిటైలర్లకు మెమెంటోలు అందచేశారు. అనంతరం పొట్లూరి వీరప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమానాలతో పీవీపీ మాల్‌కు ఒక ప్రత్యేకత ఏర్పడిందని విజ్ఞానం, వినోదం, వ్యాపారం, ఆహారం ఇలా అన్ని రకాలు పివిపి మాల్ లోనే ప్రజలకు అందుబాటులోనే ఉన్నాయని తెలిపారు. చిన్నారులు నుంచి వద్దుల వరకు అన్ని వర్గాల వారు పీవీపీ మాల్‌పై ఆదరాభిమానాలు చూపుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఎప్పటికప్పుడు కొత్త కొత్త మార్పులతో ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఏదేశ మేగినా పుట్టిన ఊరిలో పీవీపీ కి ఒక గుర్తింపు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాజధాని అమరావతి అభివద్ధి చెందేందుకు అపార అవకాశాలు మెండుగా ఉన్నాయిని తెలియజేశారు. అమరావతి మాస్టర్ ప్లాన్ యథాతథంగా అమలు చేస్తే అభివృద్ధికి అవకాశాలు ఉండటంతో పాటు వచ్చే ఐదేళ్లలో రాజధాని అమరావతి

విశేషంగా అభివృద్ధి చెందుతోందన్నారు. రాజధాని అభివద్ధిలో మేమూ భాగస్వామ్యులు అవుతామని, పారిశ్రామిక వేత్తలు పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రవి బోయపాటి, జాస్తి మూర్తి, పివిపి మాల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారాలకు అవకాశమివ్వాలి

ఎంఎల్ఎకు సిపిఎం నేతల వినతి

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయం నుండి మెయిన్‌రోడ్డు రాజుపేట వరకు ఫుట్‌పాత్‌లపై, రోడ్డుకు ఇరువైపులా వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారస్తులను పూర్తిగా తొలగించకుండా ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వ్యాపారాలు కొనసాగించుకునే విధంగా అవకాశం కల్పించాలని సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ నాయకులు ఎమ్మెల్యే కొలికపూడి

ఎంఎల్ఎకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

శ్రీనివాసరావుకు విజ్ఞప్తి చేశారు. తిరువూరు పట్టణంలో సుదీర్ఘ కాలంగా పరిష్కారానికి నోచుకోని వివిధ సమస్యలను వివరిస్తూ ఎమ్మెల్యేకు గురువారం వినతిపత్రం అందజేశారు. గతంలో పేదలకు కేటాయించిన టిడ్కో ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని, బస్టాండ్ ఔట్ గేట్ నుండి సూర్య రెస్టారెంట్ వరకు అధ్వానంగా ఉన్న రహదారిని, మెయిన్ రోడ్డు శివాలయం నుండి కొకిలంపాడు వెళ్లే రోడ్డును అభివృద్ధి చేయాలని, ఫ్యాక్టరీ సెంటర్ నుండి పిటి. కొత్తూరు వరకు మధిర రోడ్డును విస్తరించాలని, పాత తిరువూరు పొలిమేర డొంక నుండి డిగ్రీ కాలేజీ మీదుగా ఉన్న రహదారిని మెరుగుపర్చాలని, కృష్ణా జలాల తాగు నీటి కోసం ప్రతిపాదించి నిలిపివేసిన పైలెట్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, నాయకులు బి.వెంకటేశ్వరరావు, పంతంగి శ్రీనివాసరావు, ఎస్వీ.భద్రం, చప్పిడి సురేష్, ఆకుల రవి, కూరపాటి వెంకటరత్నం, ఎం.చింతయ్య, పి.లక్ష్మణరావు, సిహెచ్.సత్యనారాయణ, ఎస్‌కె నాగుల్ మీరా, ఎస్‌కె జాన్‌మియా, పి.మస్తాన్, ఎం.తిరుపతిరావు పాల్గొన్నారు.

జలదిగ్బంధంలో ఎన్‌టిఆర్ కాలనీ

ప్రజాశక్తి-విసన్నపేట

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విస్సన్నపేట స్థానిక ఎన్టీఆర్ కాలనీ జలదిగ్బంధంలో కూరుకుపోయింది. సరైన డ్రైనేజీలు, పూడికతీత లేక వర్షపు నీరు, మురుగునీరు ఇళ్లల్లోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే కాలువలో పూడికలు తీసే కార్యక్రమం చేపట్టాలని ఎన్టీఆర్ కాలనీ వాసులు కోరుతున్నారు. టిడిపి నాయకులు లలితా రామకృష్ణ, ఇల్లా రెడ్డియా, చొప్పరపు రంగాబాబు తదితరులు కాలనీవాసులను గురువారం పరామర్శించారు.

ఊపిరితిత్తుల కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: నిమ్రా ఫార్మసీ కళాశాలలో

ఊపిరితిత్తుల కేన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒమేగా హాస్పిటల్ డాక్టర్ ఎన్‌విఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ క్యాన్సర్ వల్ల మన శరీరంలో జరిగే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్ మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోలా విజయ రాజరాజేశ్వరి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శాంతి, డాక్టర్ గోపి పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా వారి ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబాని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం కలిశారు. అల్తాఫ్ బాబా తండ్రి షేక్ జిలానీ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే గురువారం అల్తాఫ్ బాబాని కలిశారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

4న సరిగమప ఆడిషన్స్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చూసుకున్న జీ తెలుగు 'సరిగమప సీజన్ 16-ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్'కు సంబంధించి ఆడిషన్స్ ఈ నెల 4వ తేదీన విజయవాడలో జరుగుతాయని ఈవెంట్ ఇంఛార్జి ఐ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభను ప్రోత్సహిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకు ఈ శని, ఆదివారాల్లో మన రాజమండ్రి, విజయవాడలో ఆడిషన్స్ నిర్వహిస్తోంది అన్నారు.. 15-30 సంవత్సరాల వయస్సుగల గాయనీగాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవచ్చని తెలిపారు. సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, విజయవాడలోని గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ సైన్సెస్, గురునానక్ కాలనీలో జరుగుతాయన్నారు. మరిన్ని వివరాల కోసం 9154670067 నెంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ: డ్రగ్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అసిస్టెంట్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆఫీసర్ రామశివ కోరారు. ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ పైన అవగాహనా సదస్సు గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆఫీసర్ రామశివ మాట్లాడుతూ...గంజాయి డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంతో, యువత మేలుకో, భవితను మలుచుకో, డ్రగ్స్ ను వదులుకో, డ్రగ్స్

మాట్లాడుతున్న రామశివ

రహిత సమాజం-సంక్షేమానికి సాంకేతం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజాన్ని కోరుతుందని, దీనికి ప్రతి ఒక్కరు కషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకి దూరంగా ఉండాలని, యువత దేశానికి పట్టుకొమ్మలని, సన్మార్గంలో పయనించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, యువత దేశానికి ఎంతైనా అవసరమని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాల్ని విరివిగా కొనసాగించడం అభినందించదగ్గ విషయమని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం ఎన్‌ఎస్‌ఎస్ బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్యూరో విజయవాడ వెస్ట్ సిఐ శ్రీనివాస రెడ్డి, ఎస్సై అల్లూరయ్య , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె భాగ్యలక్ష్మి, కళాశాల పిడి డాక్టర్ డి యుగంధర్, అధ్యాపకులు డాక్టర్ నవీన డాక్టర్ రాధిక పాల్గొన్నారు.

శాంసంగ్ వినూత్న ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

శాంసంగ్ ఉత్పత్తులను పరిచయం చేయాలనే ఉద్దేశంతో వినూత్న ప్రచారాన్ని ప్రారంభించినట్లు సంస్థ మార్కెటింగ్ ప్రతినిధి ఎం.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పటికపుడు వినూత్న ప్రచారంతో వినియోగదారులకు చేరువ అవుతున్నట్లు తెలిపారు. ఇటీవలే విడుదల చేసిన స్మార్ట్ ఫోన్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్6 స్మార్ట్ ఫోన్లు పట్ల ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.